క్లుప్తంగా

జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసు కొట్టివేయాలి



సీఐకి వినతిపత్రమిస్తున్న జర్నలిస్టులు

హిందూపురం: జిల్లాలోని తలుపుల సాక్షి విలేకరి రఘునాథ్‌రెడ్డిపై పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసు ఎత్తేయాలని బుధవారం హిందూపురం ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు వన్ టౌన్ సీఐ రాజగోపాల్‌నాయుడుకు వినతిపత్ర మిచ్చారు. వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధితుల వద్దకు వెళ్లే విలేకరులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తలుపుల రిపోర్టర్‌పై నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హిందూపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రామాంజినేయులు, జర్నలిస్టులు చంద్రశేఖర్, అలీపీరా, రాజేష్, గిరి, జగదీష్, నాగేంద్ర, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి



ఆంజనేయులు (ఫైల్)

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త కురుబ ఆంజనేయులు (56) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య లక్ష్మీదేవి, కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శంకర నారాయణ ఆంజనేయులు మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'

గుడిబండ: మండలంలోని చిగతుర్పి, కేఎన్ పల్లిలో గురువారం 'బాబు ష్యూరిటీ మోసం - గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యం జారేగౌడు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు చిగతుర్పిలో, మధ్యాహ్నం 2 గంటలకు కెఎన్ పల్లి కార్యక్రమం ఉంటుందన్నారు.

అమరాపురం: మండల పరిధిలోని బసవనపల్లి, కె.శివరం గ్రామ పంచాయతీ కేంద్రాల్లో గురువారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు బసవనపల్లిలో, మధ్యాహ్నం 3 గంటలకు కె.శివరం గ్రామంలో కార్యక్రమం ఉంటుందన్నారు.

గోరంట్ల: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర పేర్కొన్నారు. గడ్డం తండ, మండలపల్లి, కరావులపల్లితండా, గంగంపల్లి, వెంకటరమణపల్లి గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు.

సిబ్బంది నిల్.. సమస్యలు ఫుల్



ఖాళీగా దర్శనమిస్తున్న వార్డు సచివాలయం

చిలమత్తూరు: పట్టణ పరిధిలోని 29వ వార్డు సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే ప్రజలు సిబ్బంది లేకపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. రోజూ అయితే సచివాలయం తలుపులు తెరుస్తారు. సిబ్బంది ఒక్కరూ ఉండరు. కేవలం ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని వాపోతున్నారు. తమ వార్డు సచివాలయంలో సిబ్బంది లేరని, ఎన్నోసార్లు కమిషనర్‌కు చెప్పినా ప్రయోజనం లేకపోయిందని వార్డు కౌన్సిలర్ రోషన్ అలీ వాపోయారు.

వికసించిన బ్రహ్మ కమలాలు



అమరాపురం: మండల కేంద్రంలో నివాసం ఉంటున్న లత రామాంజనేయులు ఇంటి ఆవరణలో బుధవారం బ్రహ్మ కమలాలు వికసించాయి. ఒకే మొక్కకు పది దాకా పూలు రావడంతో స్థానికులు అక్కడి చేరుకొని పూజలు చేశారు.

ఎన్నాళ్లీ చీకటి బతుకులు ? !



కొట్నూరులో వెలగని విద్యుత్ దీపాలు

చిలమత్తూరు: హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు గ్రామంలో నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి అయిందంటే చాలు చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయి. పట్టణం, రూరల్ మండల పరిధిలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్‌శాఖ అధికారులు దృష్టికి స్థానికులు తీసుకువెళ్లగా విద్యుత్‌శాఖ లైన్ లాగాల్సి ఉందని సమాధానం ఇచ్చారని, ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. కరెంటు చార్జీల కోసం తిరిగే అధికారులు లైట్లు వెలగడం లేదంటే మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కంపచెట్ల మధ్య సచివాలయం



రొద్దం సచివాలయం-3 దగ్గర ఉన్న కంపచెట్లు

రొద్దం: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-3 చుట్టూ కంపచెట్లు పెరిగిపోయాయి. రోజూ కార్యాలయాలనికి వస్తున్న అధికారులు, సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా పారిశుధ్యం, పరిశుభ్రత పేరుతో ప్రచారం చేపట్టే అధికారులకు గ్రామ సచివాలయం ముందు ఉన్న ముళ్ల పొదలు కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కంపచెట్లను తొలగించాలని కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



ఎల్లోటి క్రాస్‌లో రోడ్డు వద్ద ఎండిపోయిన చెట్టు

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఎల్లోటి క్రాస్‌లో జాతీయ రహదారి పక్కన ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా మారింది. బస్ కోసం క్రాస్‌లోకి తరచూ ప్రజలు వస్తుంటారు. అలాగే ఇక్కడి నుంచి వాహన రాకపోకలు కూడా ఎక్కువగా జరుగుతుంటాయి. ప్రయాణికులు వేచి ఉన్న సమయంలో చెట్టు కూలినా, అలాగే వాహనాలు వెళ్తున్నప్పటి పడినా ప్రమాదం జరగడం ఖాయమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు ప్రమాదం జరగకనే చర్యలు తీసుకుని రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్టు తొలగించాలని కోరుతున్నారు.

ఏడాదిలో ఏం ఒరగబెట్టారో చెప్పండి



సోమందేపల్లి: మోసం గ్యారెంటీ కూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

పరిగి: ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన మేలేంటో ప్రజలకు ఇప్పటికే అర్థమైందని, సూపర్ సిక్స్‌తో క్లీన్ బౌల్డ్ ఐన కూటమి ప్రభుత్వం ప్రజలను పాలించే అర్హత కోల్పోయిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ విమర్శించారు. బుధవారం మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. కూటమి నాయకులు గ్రామాల్లో ప్రజలకు ఏం ఒరగబెట్టారని సుపరిపాలన పేరుతో తిరుగాడుతున్నారో ప్రజలకు అర్థం కాలేదన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో చంద్రబాబు దిట్ట అన్నారు. తమకు కావాల్సిన వారిని మాత్రమే కలిసి కరపత్రాలు ఇచ్చి ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లిపోతున్నారని మండిపడ్డారు. మండలంలోని శ్రీరంగరాజుపల్లి జయమంగళీ నదిలో టీడీపీ నాయకులు ఇసుకను దోచేస్తున్నారని గ్రామస్తులు ఉషశ్రీచరణ్ వద్ద వాపోయారు. అడ్డుకున్న వారిపై దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ అక్రమార్కులకు కొమ్ముకాసే అధికారులంతా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. కార్యక్రమాల్లో మండల కన్వీనర్ నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ: సోమందేపల్లి మండలం చినబాబయ్యపల్లిలో బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ క్యూఆర్‌కోడ్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ .. చంద్రబాబు తప్పుడు హామీలు ఇచ్చి సీఎం సీటులో కూర్చున్నారని, కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి ప్రశ్నించకపోవడం బాధాకరమన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత పర్యటనలకు వస్తున్న ఆదరణ ఓర్వలేక కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తోందన్నారు. రాజమండ్రిలో ఎంపీ మిథున్‌రెడ్డిని పరామర్శించడానికి షరతులు విధిస్తున్నారని, డ్రోన్‌లు వదులుతున్నారన్నారు. మండల కన్వీనర్ గజేంద్ర, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, నారాయణరెడ్డి, కంబాలప్ప, జెడ్పీటీసీ అశోక్, సూర్యప్రతాప్‌రెడ్డి, చంద్రానాయక్, శ్రీరాములు, నారాయణరెడ్డి, నరసింహమూర్తి పాల్గొన్నారు.

పథకాల పేరులో చంద్రబాబు మోసం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ శ్రేణులు

అగళి: ప్రజలకు సూపర్ సిక్స్‌తో పాటు 140కి పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏడాదిగా పాలన చేస్తున్నా హామీలు చేయకుండా ప్రజలను మోసం చేసున్నారని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ అధ్యక్షతన మండల పరిధిలోని నరసబుంది, రామన్నపల్లి పంచాయతీలో బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప, మజీ మంత్రి నర్సేగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా సూపర్ సిక్స్ హామీలు ఇవ్వడం ప్రజలను మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్షల్లో నగదు వస్తుందని నమ్మించి మోసం చేశారని దుయ్యాబట్టారు. బాబు మోసాలు, అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

అగళి మండల పరిధిలోని కదిరేపల్లి గొల్లహట్టి గ్రామానికి చెందిన పుట్టరాజు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మండల అబ్జర్వర్ సాయిలీల, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, సర్పంచు ముద్దరాజు, కృష్ణప్ప, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జయకుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు జయరామప్ప, నాయకులు సతీష్, వెంకటస్వామి, శీనప్ప శివన్న, ఈరన్న ,బసవరాజు, మధు, రాజన్న, లింగరాజు, ఈరన్న, తిమ్మరాయప్ప, గంట నాగరాజు, హనుమంతరాయప్ప, మంజునాథ్, నాగేంద్ర, గోవిందప్ప, నారాయణ, రంగనాథ్, డ్రైవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధి శూన్యం

రొళ్ల: మండలంలోని రొళ్ల పంచాయతీ కేంద్రంతో పాటు హులికుంట పంచాయతీ పరిధిలోని జీబీ హళ్లిలో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశాలను నిర్వహించారు. సీఎం చంద్రబాబు పాలనలో మాత్రం కేవలం కూటమి నాయకులు, కార్యకర్తలు మాత్రమే బాగుపడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అరాచక పాలనపై ఎదురు తిరిగితే వారిపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం తప్ప చేసిన అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు, జెడ్పీటీసీ సభ్యుడు బి.అనంతరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా కార్యదర్శి లోకేష్, తాలూకా బూత్ కమిటీ కన్వీనర్ మల్లికార్జునగౌడ, పార్టీ మండల వైస్ కన్వీనర్ నగేష్‌గౌడ, మండల ప్రధాన కార్యదర్శి మంజునాథ్, సీనియర్ నాయకులు నాగేంద్ర, విజయరంగేగౌడ్, ముద్దారెడ్డి, దొడ్డయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంతోష, సర్పంచ్ కరియమ్మ , బీజీ హళ్లి సర్పంచ్ సదాశివప్ప, మహిళ నాయకురాలు అంజలి, వరలక్ష్మీ, వైస్ సర్పంచులు రవికుమార్, సీఎం ఘట్ట రవి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు భూతేగౌడ్, జయరామప్ప, డి.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా పాలకవర్గ సమావేశం



సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు చెబుతున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు

పెనుకొండ: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన పాలకవర్గ సమావేశం రసాభాసగా మారింది. రూ.20 కోట్లతో చేపట్టే అభివృద్ధి ప్రతిపాదనలతో సమావేశం ప్రారంభం మొదలైంది. దీనికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు వైస్ చైర్మన్లు సునీల్, నందిని, కౌన్సిలర్లు సుధాకరరెడ్డి, తయూబ్, సద్దాం, శేషాద్రి, నాగరత్న, అంజలి, బోయ హారతి, షహనాబీ తదితరులు ప్రకటించగా.. మిగిలిన సభ్యులు రఘునాథరెడ్డి, భాస్కర్‌నాయక్, రామాంజినేయులు తదితరులు మద్దతు తెలిపారు. అభివృద్ధి పనులకు అడ్డుపడొద్దని కమిషనర్ సతీష్ వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లకు సూచించారు. దీనికి స్పందించిన సభ్యులు తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, అయితే తమకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కనీసం వీధి లైట్లు వేస్తే కూడా సమాచారం లేదని వాపోయారు. సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిలర్లు తగిన గౌరవం ఉంటుందని, అపార్థం చేసుకోవద్దన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలకు సభ్యులు ఆమోదం తెలిపినట్లు కమిషనర్ పేర్కొనగా, ప్రతిపాదలనలపై బాయ్‌కాట్ చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ సభ్యులు పేర్కొన్నారు.

వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు



కౌన్సిల్ మీట్‌లో మాట్లాడుతున్న కమిషనర్ జగన్నాథ్

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు ఆధ్యక్షతన కౌన్సిల్ మీట్ జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ రూ.2 లక్షతో వీధి దీపాలను అన్ని వార్డుల పరిధిలో ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీటి సమస్యపై కూడా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. దాదాపు రూ.8 కోట్ల వరకు విద్యుత్ బకాయిలు ఉన్నాయని, దాదాపు రూ.62 లక్షల బకాయిలను చెల్లించడానికి సమావేశంలో తీర్మానం చేశామన్నారు.

అభివృద్ధి మాటున 'కూటమి' దోపిడీ



సోమఘట్టలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక తదితరులు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

చిలమత్తూరు: 'రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణా, మద్యం ఏరులై పారుతోంది. అభివృద్ధి మాటున కూటమి నేతలు దోపిడీ యథేచ్ఛగా జరుగుతోంది' అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక విమర్శించారు. బుధవారం ఆ పార్టీ మండల కన్వీనర్ ఎస్. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దేమకేతేపల్లి పంచాయతీలోని గాద్రాళ్లపల్లిలో 'బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టేకులోడు, కోడూరు, పలగలపల్లి, చాగలేరు, సోమఘట్ట, మొరసలపల్లి, కొడికొండ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను వివరించారు. సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ సంక్షేమ పథకాలని, సూపర్‌సిక్స్ హామీలంటూ ప్రజలను వంచన చేసి చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, అరాచకాలను ఎండగడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కవిత, ఎస్సీ సెల్ సూర్యమోహన్, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు అమరనాథ్‌రెడ్డి, అన్సర్ అహ్మద్, గిరిధర్‌రాజు, రామచంద్రారెడ్డి, న్యాయవాది రామచంద్రారెడ్డి, ఎంపీటీసీలు కవిత, ఆదినారాయణ, మంజునాథ్‌రెడ్డి, సర్పంచులు జయశంకర్‌రెడ్డి, రత్నమ్మ, మాజీ ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గంగాధరప్ప, ఆదర్శ్, లక్ష్మీనారాయణరెడ్డి, ఓబులేసు, మద్దిలేటి, టేకులోడు జబి, శేషాద్రిరెడ్డి, అశ్వర్థరెడ్డి, నాగేంద్రరెడ్డి, అయూబ్, ఫారుఖ్, రంగారెడ్డి, నాగిరెడ్డి, అంజన్‌రెడ్డి, బాబు, లక్ష్మీపతిరెడ్డి, చౌడిరెడ్డి, రామిరెడ్డి, విష్ణు రెడ్డి, రంగప్ప, నంజిరెడ్డి, రంగప్ప, నాగభూషణరెడ్డి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట

లేపాక్షి: మండలంలోని బిసలమానేపల్లిలో నూతనంగా నిర్మించిన సీతారామ ఆలయంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ హోమాలు, పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు.

నిరుపేదల అభ్యున్నతికి కృషి



మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ రూరల్: పేదల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో పీ4 కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్థికంగా స్థిరపడిన వ్యాపారస్తులు, అధికారులు పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహసీల్దార్ స్వాతి, ఎంపీడీఓ నరేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: సమాజంలో అసమానతలు తొలగించడం కోసమే ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని మంత్రి సవిత తెలియజేశారు. బుధవారం స్థానిక ఎస్ఎల్‌వీ ఫంక్షన్ హాల్‌లో పీ 4 కార్యచరణపై మంత్రి సవిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు.

ఆర్ఎల్ కొత్తూరులో చోరీ

రొద్దం: మండల పరిధిలోని ఆర్ఎల్ కొత్తూరులో మంగళవారం రాత్రి హరి అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. రూ.8 వేల నగదుతో పాటు భూములకు సంబంధించిన పత్రాలను దుండగులు ఎత్తుకెళ్లారని బాధితుడు హరి వాపోయారు.

పరిగి ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎంపిక

పరిగి: పరిగి మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గిరీష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా నరసింహమూర్తి, గౌరవాధ్యక్షుడిగా రమేష్ , కార్యదర్శిగా హరిప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా శ్రీనివాసరెడ్డితో పాటు ఈసీ మెంబర్లను ఎంపిక చేశారు.

తాగునీటి సౌకర్యం కల్పించండి

గోరంట్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వెనక భాగంలోని జర్నలిస్టు కాలనీకి తాగునీటి సౌకర్యలేక జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని నీటి సౌకర్యం కల్పించాలని మంత్రి సవితకు గోరంట్ల మండల జర్నలిస్టులు బుధవారం గోరంట్లలో వినతిపత్రం అందించారు. స్పందించిన మంత్రి తాగునీటి సౌకర్యం కోసం పైపులైన్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ భర్త నాగేనాయక్‌కు సూచించారు.

ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

పెనుకొండ: ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలని, ఇందు కోసం ప్రతి విద్యార్థి రాజీలేని పోరాటం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండలశాఖ అధ్యక్షుడిగా గణేష్, కార్యదర్శిగా ప్రేమ్‌తో పాటు మరో 51 మందిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం

భక్తిశ్రద్ధలతో శ్రీచక్ర పూజ



శ్రీచక్ర పూజ నిర్వహిస్తున్న మహిళలు

మడకశిర: పట్టణంలోని షిర్డిసాయిబాబా ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా రోజూ శ్రీచక్ర పూజను నిర్వహిస్తున్నారు. బుధవారం కూడా మహిళలు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

మడకశిర: పట్టణంలో నిర్మిస్తున్న కుంచిటి వక్కలిగ సముదాయ భవనానికి స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని కుంచిటి వక్కలిగల నాయకులు పాండురంగప్ప, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు బుధవారం మడకశిరలో ఎమ్మెల్యేని సన్మానించారు.

సకాలంలో ఎరువులు అందించండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సరస్వతి

హిందూపురం: రైతులకు సరైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీపీ రత్నమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ సరస్వతి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ చాలామంది ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు తమపేరితో కాకుండా భార్య, తల్లి పేరిట రేషన్‌కార్డులు మార్పులు చేస్తున్నారని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మూడు వారాలకు సంబంధించిన ఉపాధి బిల్లులు వచ్చాయని వాటిని చెల్లిస్తామన్నారు. అనంతరం వివిధ పనులు, ప్రజా సమస్యలపై సభ్యులు మాట్లాడారు. ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీలు రఘునాథరెడ్డి, రామాంజి, జెడ్పీటీసీ నాగభూషణం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్థ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చార్జీల భారం మోపడం అన్యాయం

పెనుకొండ: రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం అన్యాయమని సీపీఎం నాయకుడు హరి పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల భారం మోపడాన్ని నిరసిస్తూ బుధవారం ట్రాన్స్‌కో ఏఈకి వినతిపత్రం అందించారు. నాయకులు బాబావలి, గంగాధర, మహబూబ్‌బాషా, నరసింహులు, ఆనంద్, సూరి తదితరులు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వార్డుల పర్యటన



రెండో వార్డులో గడ్డి మొక్కలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్

పావగడ: స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నీరు, చరండి, రోడ్డు , వీధి దీపాల వ్యవస్థలను పరిశీలించారు. ఖాళీ స్థలాల్లో పెరిగిన గడ్డి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. మున్సిపల్ అధ్యక్షుడు సుదేశ్‌కుమార్, ముఖ్యాధికారి జాఫర్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు రాజేశ్ తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.